అన్నదాతలకు భరోసా

డెవలప్‌మెంట్ వాచ్

ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు నేనున్నానంటూ సీఎం జగన్ కొండంత భరోసా కల్పించారు. సాగులో కీలకమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులన్నీ ఒకేచోట లభించేలా ప్రతీ గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలు నిర్మించారు. రైతులు పండించిన పంటలనూ ఈ కేంద్రాల ద్వారానే కొనుగోలు చేస్తూ దళారీల ప్రమేయం లేకుండా గిట్టుబాటు ధర కల్పిస్తున్నారు. భీమిలి నియోజకవర్గంలో రూ.9.81 కోట్లతో 45 రైతు భరోసా కేంద్రాలను నిర్మించి అన్నదాతలకు ఎనలేని ప్రయోజనం చేకూర్చారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకోవడంతో సకాలంలో నిర్మాణ పనులు పూర్తయి అందుబాటులోకి వచ్చాయి.

– తగరపువలస


ఆనందపురం మండలం పెద్దిపాలెంలో నిర్మించిన రైతుభరోసా కేంద్రం


భీమిలి మండలం శింగనబందలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం


పద్మనాభం మండలం మద్ది గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం


ఆనందపురం మండలం వేములవలసలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

వచ్చేది జగనన్న ప్రజా ప్రభుత్వమే

- పరిపాలన రాజధానితో మరింత ప్రగతి
- చంద్రబాబు మేనిఫెస్టో మోసపూరితం
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కొమ్మాది: రాష్ట్రంలో మరలా వచ్చేది జగనన్న ప్రజా ప్రభుత్వమే అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలో గల వారాహినగర్, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, దుర్గానగర్, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో శనివారం ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. గడిచిన ఐదేళ్లలో సీఎం జగన్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధితోపాటు మరలా ప్రభుత్వం వచ్చిన తర్వాత చేయబోయే కార్యక్రమాలు గడప గడపకు వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో మోసపూరితమన్నారు. బాబు కుట్రల వల్లే ప్రస్తుతం రెండు నెలల నుంచి పింఛన్ కోసం వృద్ధులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. మరలా బాబు వస్తే రావణ రాజ్యం చూడాల్సి వస్తుందన్నారు. ఓటు వేసే ముందు ప్రజల ఇంటి వద్దకు సంక్షేమ పాలన కావాలో... లేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగే అవినీతి పాలన కావాలో ఆలోచించుకోవాలని సూచించారు. సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కాగానే విశాఖ పరిపాలన రాజధాని కావడం ఖాయమని, పరిశ్రమలు కూడా ఎక్కువగా వస్తాయన్నారు. గతంలో భీమిలి ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి భూ ఆక్రమణలు, కబ్జాలు, నేరాలు – ఘోరాలు చేశారు తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. అటువంటి వ్యక్తికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.


మహిళలకు కండువా కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పార్టీలోకి 30 మంది మహిళలు

స్థానిక ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలోని టీడీపీ, జనసేన పార్టీకి చెందిన 30 మంది మహిళలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ మహిళలకు పెద్ద పీట వేశారని, వారి కోసం ప్రత్యేకంగా దిశ యాప్ తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, పార్టీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, నాయకులు ఉప్పులూరి గోపి, అల్లాడ ఉమా మహేశ్వరావు, లొడగల రామ్మోహన్, చెన్నాదాసు, మాదు చంటి, బుజ్జి, దువ్వి వాసు, ముదుండి రాజేశ్వరి, చిల్లా శ్రీనివాసరెడ్డి, బొబ్బిలి చిన్న, చెన్నా ఎల్లయ్య, పవన్, తదితరులు పాల్గొన్నారు.


ఎండాడలో మహిళలకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మూకుమ్మడిగా వలంటీర్ల రాజీనామా

తగరపువలస : భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మికి మద్దతుగా ఆనందపురం మండలం శొంఠ్యాం పంచాయతీకి చెందిన 18 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అభిమానంతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు తామంతా మూకుమ్మడిగా రాజీనామాలు సమర్పించినట్టు తెలిపారు. కె.పుష్పలత, పి.వెంకటరావు, సీహెచ్.శ్రావణి, డి.శ్రీను, ఎస్.స్వాతి, ఎ.వేణు, ఎ.సత్యవతి, ఎస్.అప్పలరాజు, జి.భారతి, కె.భవానీ, సీహెచ్ అరుణ, జి.భాగ్యలక్ష్మి, బి.శిరీష, ఎం.జయలక్ష్మి, టి.రాములమ్మ, ఎస్.రేణుక, బి.హేమలత, జి.వరలక్ష్మి తదితరులు రాజీనామాలు చేశారు.


రాజీనామా చేసిన శొంఠ్యాం వలంటీర్లు

పది మంది వలంటీర్ల రాజీనామా

పద్మనాభం: మండలంలోని రెండు సచివాలయాలకు చెందిన పది మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. పాండ్రంగి సచివాలయానికి చెందిన తొమ్మిది మంది, కోరాడకు చెందిన ఒకరు రాజీనామా చేశారు. వీరు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో బి.శైలజకు అందజేశారు. 337 మంది వలంటీర్లుకు ఇంత వరకు 174 మంది రాజీనామా చేశారు.

బూత్ కమిటీలు సమర్థంగా పనిచేయాలి

తగరపువలస : ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే బూత్ కమిటీల ప్రతినిధులు అప్రమత్తంగా వ్యవహరించి సమర్థంగా పని చేయాలని వైఎస్సార్‌సీపీ ఆనందపురం మండల అధ్యక్షుడు బంక సత్యం కోరారు. పార్టీ మండల కార్యాలయంలో 50 బూత్‌లకు సంబంధించిన 200 మందితో శనివారం సమావేశమయ్యారు. ఈ పది రోజులపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. గత ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించాలన్నారు. ఇంటింటికీ వెళ్ల కరపత్రాలు, స్టిక్కర్లు అందించాలన్నారు. ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మి గెలుపు కోసం ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని నమూనా ఈవీఎం చూపించి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం

అవకాశవాది చంద్రబాబు మాటలు నమ్మొద్దు

జీవీఎంసీ విప్ ముత్తంశెట్టి ప్రియాంక

తగరపువలస : చంద్రబాబు మాటలు విశ్వసిస్తే విష సర్పం నోటిలో తల పెట్టినట్టేనని, అటువంటి అవకాశవాది మాటలు ఎవరూ నమ్మొద్దని జీవీఎంసీ విప్, కార్పొరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక కోరారు. ఆనందపురం మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ఆనందపురం, శొంఠ్యాం పంచాయతీల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు శనివారం పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. గత ఐదేళ్లలో ఆయన అమలు చేసిన పథకాలకు మరింత పదును పెట్టి సంక్షేమ ఫలాలు అందరికీ అందించేందుకు సిద్ధంగా వున్నారన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, పాండ్రంగి శ్రీను, లెంక రాంబాబు, చందక లక్ష్మి, గంట్రెడ్డి శ్రీనివాస్, కోరాడ వెంకట రమణారావు, షిణగం రాంబాబు, కోరాడ ముసిలినాయుడు, ఇల్లపు వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.


ఆనందపురంలో మాట్లాడుతున్న జీవీఎంసీ విప్ ముత్తంశెట్టి ప్రియాంక

ప్రచార పర్వం


తగరపువలస : జీవీఎంసీ ఒకటో వార్డు కొండపేటలో మాజీ కౌన్సిలర్ ఉప్పాడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం


తగరపువలస : ఆనందపురం మండలం లొడగలవానిపాలెంలో ఇంటింటా ప్రచారంలో సర్పంచ్ లొడగల రమణ, పాండ్రంగి అప్పారావు, బంక సూర్యనారాయణ, నాయుడు


తగరపువలస : ఆనందపురం పంచాయతీ వెల్లంకిలో పిన్నింటి వెంకటరమణ, ఎస్.చంద్రమౌళి, పడాల రాము, తోణంగి అప్పారావు ప్రచారం


తగరపువలస : జీవీఎంసీ రెండో వార్డు గాంధీబొమ్మ వీధిలో తమ్మిన నరసింగరావు, లెంక రమేష్, సారథి, శ్రీను ప్రచారం


తగరపువలస : భీమిలి మండలం మూలకుద్దులో ఇంటింటా ప్రచారంలో స్వతంత్ర అభ్యర్థి నాగోతు నాగమణి


భీమునిపట్నం : అప్పికొండ వీధి సచివాలయం పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ యువజన విభాగ సభ్యులు


మధురవాడ : మారికవలస ఆర్‌జీకే కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు


మధురవాడ : వైఎస్సార్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు అప్పారావు


మధురవాడ : స్వతంత్రనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న శివారెడ్డి, జీలకర్ర గణేష్, సంతోష్

బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

భీమునిపట్నం: భీమిలి సమీపంలోని కీతిన్‌పేట వద్దనున్న ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికను శనివారం ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలు ఈ నెల 20 నుంచి 25 వరకు వైభవంగా నిర్వహించనున్నారు, ఆలయ ట్రస్టీలు కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి, కె.వి.భానోజీరావు, కె.శ్రీనివాసరావు, వి.బంగార్రాజు గోడ పత్రిక ఆవిష్కరించారు.

ప్రజా సంఘాల జన చైతన్య యాత్ర

తగరపువలస : ప్రజా సంఘాలు శనివారం తగరపువలసలో జన చైతన్య యాత్ర నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, ప్రగతి శీల మహిళా సంఘం, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ యాత్ర చేపట్టారు. గత నెల 14న నెల్లూరులో యాత్ర ప్రారంభమైనట్టు రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు వల్లూరి రాజబాబు తెలిపారు. అరుణోదయ కళాకారులు ఆటపాటలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. నాగేంద్ర మాట్లాడుతూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. నెలబాలుడు, కుంచె అంజిబాబు, బి.గంగ, మల్సూర్, సుధాకర్, పోతుల రమేష్, రాకేష్, రామన్న, సూర్యకళ పాల్గొన్నారు.

‘గంటా’కు ఓటుతో బుద్ధి చెప్పండి

- గెలిచాక ప్రజలను పట్టించుకోడు
- ప్రజలకు నిత్యం అందుబాటులో వుండే నన్ను మరోసారి ఆశీర్వదించండి
- పంచ గ్రామాల భూ సమస్యకు చంద్రబాబే కారణం
- అయినా ఇళ్ల మరమ్మతులకు అధికారికంగా జీవో ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దే
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


శిడగం వీధిలో మహిళకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు


లండగరువులో మహిళకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు


లండగరువులో పైడితల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి


ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు స్వాగతం పలికేందుకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సింహాచలం: గెలిచిన తర్వాత ప్రజలకు ముఖం చూపించని, ఇంటికి వెళ్తే మేడ దిగి రాని వ్యక్తి టీడీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. అలాంటి వ్యక్తి మీకు కావాలా... అని ప్రశ్నించారు. కనీసం ప్రజలను కలిసి ఓటు అడగడానికి కూడా ఓపిక లేని వ్యక్తి గంటా అని... అటువంటి వ్యక్తికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ 98వ వార్డులోని లండగరువు, అడవివరం, చాకిరేవుకొండ, సాయినగర్, శిడగంవీధిలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ చేపట్టి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా రూ.2.70 లక్షల కోట్లు అవినీతికి తావు లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు అందించిన రియల్ హీరో అని కొనియాడారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు పాలనకు, ఐదేళ్ల సీఎం జగన్ పాలనకు ఉన్న తేడాను ప్రజలంతా గమనించాలన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే పథకాలు అందించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు.

చంద్రబాబు వల్లే పంచగ్రామాల భూ సమస్య

సింహాచలం దేవస్థానంతో ముడిపడి ఉన్న పంచగ్రామాల భూ సమస్య 1996లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే వచ్చిందన్నారు. అప్పుడే రైతుల హక్కులను కాలదోస్తూ దేవస్థానానికి పట్టాలు ఇచ్చిన విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. అలాంటి భూ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న వ్యక్తి సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇళ్ల మరమ్మతుల కోసం అధికారికంగా జీవో ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అడవివరం బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణ కూడా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే జరుగుతోందన్నారు. చంద్రబాబు వస్తే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. కానీ జగన్‌మోహన్ రెడ్డి వస్తే ప్రభుత్వమే మన దగ్గరకు వస్తుందన్నారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు లండగరువులోని పైడితల్లి అమ్మవారి ఆలయంలో ముత్తంశెట్టి పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, ఇన్‌చార్జి ఎర్ర వరహానరసింహం, అడవివరం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు కర్రి సత్తిబాబు, నడింపల్లి రామరాజు, బోర కృష్ణారెడ్డి, బొట్టా శ్రీను, ఆదిరెడ్డి, మజ్జి ధర్మా, ఆకుల నాగరాజు, శిడగం తాతబాబు, రచ్చ వర్మ, దిలీప్‌రెడ్డి, లండ రమణ పాల్గొన్నారు.